# యువతదే కీలక బాధ్యత

- ప్రతీ ఓటరును కలిసి చైతన్యం చేయాలి
- బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

వనస్థలిపురం, నవంబర్ 5: ఎన్నికల ప్రచారంలో యువతదే కీలక బాధ్యత అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో హరిహరపురం కాలనీకి చెందిన సందడి సందీప్‌రెడ్డి తన 200ల మంది అనుచరులతో ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న, రాష్ట్ర నాయకుడు వేంరెడ్డి నర్సింహారెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఓటర్‌ను కలిసి బీఆర్ఎస్‌కు ఎందు ఓటు వేయాలో వివరించాలన్నారు. అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందిన విధానం, హైదరాబాద్, ఎల్బీనగర్ అభివృద్ధిని వివరించాలన్నారు. సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పక్షాలకు ఓటు వేస్తే జరిగే నష్టాలను తెలియజేయాలని సూచించారు. యువతకు పార్టీలో తగిన ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. పార్టీలో చేరిన సందీప్‌రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాధవరం నర్సింహారావు, గడ్డం మల్లేశ్‌గౌడ్, అనిల్ చౌదరి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేయండి..

హయత్‌నగర్, నవంబర్ 5: సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని కారు గుర్తుకు ఓటువేసి ఆశీర్వదించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అభ్యర్థించారు. ఆదివారం హయత్‌నగర్ డివిజన్‌లోని అన్మగల్ హయత్‌నగర్, కురుమబస్తీలో బీఆర్ఎస్ యువజన విభాగం సీనియర్ నాయకుడు గొరిగె ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి దాదాపు వంద మంది యువకులు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ఐదేండ్లుగా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని రూ.3,718 కోట్లతో అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనలో ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి లబ్ధిదారుడికి అందేలా తన వంతు కృషిచేశానని తెలిపారు. తాను చేపట్టిన అభివృద్ధిని గుర్తించి మరోమారు ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిక మెజార్టీతో గెలిపించాలని, కారు గుర్తుకు ఓటువేసి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో బీజేపీ నుంచి శేఖర్, రజాక్, దేవేందర్, రాము, ఆదిత్య, శ్రీను, కాంగ్రెస్ నుంచి వినయ్‌గౌడ్, విక్కి, పవన్, నందకిశోర్‌తోపాటు పలువురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్, మాదవరం నర్సింహారావు, గుడాల సందీప్, లింగం మనోజ్, వస్పరి బలరాం, తదితరులు పాల్గొన్నారు.

### రాజప్పనగర్‌లో బీఆర్ఎస్‌లో పలువురి చేరిక..

హయత్‌నగర్ డివిజన్‌లోని రాజప్పనగర్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, సీనియర్ నాయకులు దీపావళి శ్రావణ్‌కుమార్, గుత్తా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీకి చెందిన దాదాపు 50 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారు అక్షయ బాబు, చంద్రశేఖర్, లింగయ్య యాదవ్, సుధీర్‌తో పాటు పలువురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దీపావళి శ్రీకాంత్, సింగిరెడ్డి మల్లీశ్వరిరెడ్డి, గుడాల సందీప్, లింగం మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న సందడి సందీప్‌రెడ్డి, తదితరులు

### కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి

ఎల్బీనగర్, నవంబర్ 5: ఎల్బీనగర్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కార్యకర్తలంతా కలసికట్టుగా పనిచేసి పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోరారు. ఆదివారం కొత్తపేట డివిజన్‌లోని కామినేని చౌరస్తా నుంచి సీరీస్ రోడ్డులో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అసెంబ్లీ ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాలన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓటును అభ్యర్థించాలన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసే నాయకులకు పట్టం కట్టాలన్నారు. దేశంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణ నంబర్‌వన్‌గా నిలించిందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల కోసం పనిచేసే నాయకుడిని గెలిపించండి

ఎల్బీనగర్, నవంబర్ 5: ప్రజల కోసం నిరంతరం పనిచేసే ప్రజా నాయకుడు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సతీమణి, జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ దేవిరెడ్డి కమలారెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం చైతన్యపురి డివిజన్ పరిమల హోమ్స్ 3 అపార్ట్‌మెంట్ వాసులతో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో దేవిరెడ్డి కమలారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎల్బీనగర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. రాబోయే రోజుల్లో భవిష్యత్తు తరాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రణాళికలు చేస్తూ ముందుకు వెళ్తున్నారన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో నంబర్‌వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు సుధీర్‌రెడ్డి శక్తివంచన లేకుండా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గజ్జల మధుసూదన్‌రెడ్డి, అపార్ట్‌మెంట్ అధ్యక్షుడు చార్లెస్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నీరబ్‌కుమార్, నాయకులు త్రివేది, పవన్, గట్టు శ్రీనివాస్, రమణారెడ్డి, వీరన్న యాదవ్, జంగ్లీ కిషన్, పర్శపు శ్రీధర్, రాసమల్ల శ్రీనివాస్, జాఫర్, మధు, ఆనంద్, కడారి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

### జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

మన్సూరాబాద్, నవంబర్ 5: ఎల్బీనగర్ అభివృద్ధే ధ్యేయంగా పని చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ప్రజలు వాగ్దానం చేస్తున్నారని మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హయత్‌నగర్ పరిధి రాజరాజేశ్వరికాలనీలో ఆదివారం బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కొప్పుల విఠల్‌రెడ్డి మాట్లాడుతూ.. పది సంవత్సరాల కాలంలో సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధే నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి పునాదులు వేస్తాయని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ గెలుపునకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోచబోయిన జగదీశ్‌యాదవ్, పురుషోత్తంరెడ్డి, నర్సింహ గౌడ్, మాధవరెడ్డి, శ్రీకాంత్, ఉదయ్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

### సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

చంపాపేట, నవంబర్ 5: కారు గుర్తుకు ఓటేసి.. సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని చంపాపేట బీఆర్ఎస్ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గోకుల్ సరోజ తెలిపారు. దుర్గాభవానీనగర్, ఎస్‌జీఆర్ కాలనీల్లో బీఆర్ఎస్ మహిళా విభాగం, బూత్ కమిటీ సభ్యులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజిత, పద్మ, అనురాధ, బాగ్యలక్ష్మి, మాధవి, కవిత, సరిత, విజయలక్ష్మి, అవంతి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



హయత్‌నగర్‌లో బీఆర్ఎస్‌లో చేరిక కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి




కొత్తపేట డివిజన్ కామినేని చౌరస్తా సీరీస్ రోడ్డులో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



చైతన్యపురి డివిజన్ పరిమల హోమ్స్ 3 అపార్ట్‌మెంట్ వాసుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సతీమణి దేవిరెడ్డి కమలారెడ్డి



రాజరాజేశ్వరికాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి తదితరులు



చంపాపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మహిళా విభాగం, బూత్ కమిటీ సభ్యులు



బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, సీనియర్ నాయకులు దీపావళి శ్రావణ్‌కుమార్, గుత్తా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న వివిధ పార్టీల నాయకులు

## సామనగర్ అధ్యక్షుడిగా సాబ బల్వంతరెడ్డి



నూతన అధ్యక్షుడు సామ బల్వంతరెడ్డి, కార్యదర్శి సుధాకర్ గుప్తాను అభినందిస్తున్న సామనగర్ వాసులు

వనస్థలిపురం, నవంబర్ 5: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సామనగర్ కాలనీ అధ్యక్షుడిగా సామ బల్వంతరెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం కాలనీలో బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్ష పదవికి బల్వంతరెడ్డి, జానయ్యగౌడ్ పోటీ పడగా బల్వంతరెడ్డిని కాలనీవాసులు ఎన్నుకున్నారు. మొత్తం 177 ఓట్లు పోలవగా బల్వంతరెడ్డికి 105 ఓట్లు వచ్చాయి. ప్రధాన కార్యదర్శిగా సుధీకర్ గుప్తా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా నంద్యాల వేణు మనోహర్‌రెడ్డి, కోశాధికారిగా గంధం ప్రవీణ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షకార్యదర్శులు మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో పనిచేస్తామన్నారు. తమకు ఓటు వేసి ఎన్నుకున్న కాలనీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.